నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ మంగళవారం 27-4-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 223 పేజీలు:4 వెల: రూ.1/-

ప్రజల చైతన్యంతోనే కరోనా అంతం..కేంద్ర మంత్రి..

హైదరాబాద్ ఏప్రిల్ 26:ప్రజల చైతన్యంతోనే కరోనాని అంతమొందించ గలమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా నగరంలోని కోవిడ్ చికిత్స ఆస్పత్రులైన గాంధీ, కింగ్ కోటి, ఇఎస్ఐ,టిమ్స్ ఆస్పత్రులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను, ఆస్పత్రిలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ ఐసియు వార్డులు, వ్యాక్సినేషన్ సెంటర్స్‌ను కూడా మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కరోనాపై పూర్తిగా అవగాహణ పెంచుకోవాలని, అప్పుడే దానిని తరిమికొట్టే పరిస్థితి ఉంటుందన్నారు. గాంధీ ఆస్పత్రిని పూర్తి కోవిడ్ ఆస్పత్రిగా మార్చడంతో రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి రోగులు వస్తున్నారని, దీంతో అక్కడ తగినంతగా బెడ్స్, ఆక్సీజన్, రెమిడెసివర్ అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. అలాగే కేంద్రం నిధులతో గాలిలో నుంచే 2వేల లీటర్ల ఆక్సీజన్ నిమిషానికి తీసే పిఎస్ఎ యూనిట్ నిర్మాణాన్ని పరిశీలించి తొందరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వ్యాక్సిన్ కొరత తీరడానికి మూడు షిఫ్టులలో 24 గంటలు వ్యాక్సిన్ ఉత్పత్తిని ఆయా కంపెనీలు చేస్తున్నాయని తెలిపారు. ఆక్సీజన్ కొరత లేకుండా కూడా 12 కంపెనీలు 360 మెట్రిక్ టన్నుల ఆక్సీజన్‌ను తెలంగాణకు పంపుతున్నాయని, సమీప రాష్ట్రాల నుంచి విదేశాల నుంచి యుద్ధ విమానాలను ఉపయోగించి ఆక్సీజన్ తీసుకొస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. టిమ్స్‌లో మరో 2 ఫ్లోర్స్‌లో ఐసియుతో సహా జనరల్ వార్డులను ఏర్పటుచేయవచ్చని అన్నారు. పిఎం కేర్ నిధితో టిమ్స్‌లో ఏర్పాటుచేసిన రెండు వందల వెంటి లేటర్స్, బెడ్స్‌లో వంద ఖాళీగానే ఉన్నాయని ఆయన వివరించారు. ఎన్ఆర్‌బిఎం ఆక్సీజన్ మాస్కుల కొరత లేకుండా చూడడంతో పాటు, టిమ్స్‌కు కేటాయించిన గాలి ద్వారా ఆక్సీజన్ తయారుచేసుకునే ఎక్విప్‌మెంట్ త్వరగా వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని అన్నారు. టిమ్స్‌లో ఆక్సీజన్ గాని రెమిడెసివర్ కొరతలేదని, తాను సందర్శించిన అన్ని ఆస్పత్రులలో బెడ్స్, ఆక్సీజన్ ఇతర సదుపాయాలు బాగున్నాయని అన్నారు. రెండు రోజుల్లో వ్యాక్సిన్ కొరత, ఆక్సీజన్ కొరత తీరుతుందన్నారు. సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో కోవిడ్ సర్వీసెస్ ప్రిపేర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని అక్కడ ఉన్న వ్యాక్సినేషన్ సెంటర్‌ను సందర్శించి రోగులతో వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరు మాస్క్‌లు ధరించి, భౌతిక దూరం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కష్ట సమయంలో ఆదుకోకుండా మోడిని విమర్శించడం తగదన్నారు. రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపదని పరిస్థితిని బట్టి సహాయం అందిస్తుందన్నారు. కేంద్రం ఆరోగ్య శాఖకు ఇచ్చిన నిధులు ఈ అత్యవసర సమయంలో ఖర్చు పెట్టుకోవాలని సూచించారు. మే, జూన్ నెలలో రెండు నెలలపాటు అదనంగా ఉచిత రేషన్ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఆస్పత్రులలో పరిస్థితులపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్‌తో త్వరలోనే మాట్లాడుతానని చెప్పారు.

ఆపదలో ఉన్నా అంటే చాలు నేనున్నా అంటున్న కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 26: ప్రస్తుత కరోనా మహమ్మారి సమయంలో సాయం చేసే చేతుల కోసం ఎదురు చూసే చూపులు ఎన్నో. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఓ యువతి కొవిడ్ భారిన పడి ఆస్పత్రిలో చేరింది. తమ సోదరి స్థితిని వివరిస్తూ యువకుడు రెమ్‌డెసివిర్ డ్రగ్ కావాల్సిందిగా మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్ ద్వారా విన్నవించాడు. దయచేసి ఆంధ్రా ప్రజలను ఆదుకోవాల్సిందిగా కోరాడు.

దీనిపై తక్షణం స్పందించిన మంత్రి కేటీఆర్ తన స్నేహితుడు, ఏపీ పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి మేకపాటి గౌతమ్ మీకు సహాయం చేయనున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ సూచన మేరకు ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్ బాధితులకు అవసరమైన సహాయాన్ని వెంటనే అందించారు. దీనిపై బాధితుడు స్పందిస్తూ ఇరు రాష్ట్రాల మంత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తెలంగాణ, ఆంధ్రా బేదం భావం లేకుండా ఆపదలో ఉన్నా అంటే చాలు నేనున్నా అని ధైర్యం చెప్పి సహాయం చేసేవాడే మా కేటీఆర్ అన్న అని నెటిజన్లు సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు.

మోదీతో సీడీఎస్ రావత్ భేటీ.. కరోనా పోరులో ఆర్మీ పాత్రపై వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:: ప్రధాని నరేంద్ర మోదీని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ సోమవారం కలిశారు. కరోనా మహమ్మారిని ఎదుర్కోవటానికి సాయుధ దళాలు చేపడుతున్న సన్నాహాలు, సహాయ కార్యకలాపాలను వారిద్దరు సమీక్షించారు. గత 2 సంవత్సరాల్లో పదవీ విరమణ చేసిన లేదా స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసిన సాయుధ దళాలకు చెందిన వైద్య సిబ్బందిని వారి ప్రస్తుత నివాస స్థలానికి సమీపంలోని కరోనా కేంద్రాల్లో సేవలందించాలని కోరినట్లు మోదీకి రావత్ వివరించారు. పదవీ విరమణ చేసిన ఇతర వైద్య అధికారులు అత్యవసర హెల్ప్‌లైన్ల ద్వారా సంప్రదింపుల కోసం తమ సేవలను అందించాలని కోరినట్లు చెప్పారు. ఆర్మీ కమాండ్ ప్రధాన, కార్ప్స్, డివిజన్ ప్రధాన కార్యాలయాలతోపాటు నేవీ, ఐఎఎఫ్ విభాగాల్లోని సిబ్బందిని కూడా ఆసుపత్రులలో నియమించినట్లు ప్రధాని మోదీకి రావత్ వివరించారు. ఆసుపత్రులలో నర్సింగ్ సిబ్బందిని కూడా పెద్ద సంఖ్యలో నియమించినట్లు వెల్లడించారు.

సాయుధ దళాలకు చెందిన సంస్థల వద్ద ఉన్న ఆక్సిజన్ సిలిండర్లను ఆసుపత్రులకు పరఫరా చేస్తున్నట్లు సీడీఎస్ రావత్ ప్రధాని మోదీకి వివరించారు. అధిక సంఖ్యలో వైద్య సదుపాయాల ఏర్పాటు, సాధ్యమైన చోట సైనిక వైద్య మౌలిక సదుపాయాలను పౌరులకు అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. విదేశాల నుంచి ఆక్సిజన్, ఇతర నిత్యావసరాలను రవాణా చేయడానికి వాయుసేన చేపడుతున్న కార్యకలాపాలను ప్రధాని మోదీతో రావత్ సమీక్షించారు.

కేంద్రీయ, రాష్ట్రీయ సైనిక్ వెల్ఫేర్ బోర్డులు, ప్రధాన కార్యాలయాల్లోని అధికారులను మారుమూల ప్రాంతాలతో సహా సాధ్యమైనంతవరకు మాజీ సైనికులు, మాజీ అధికారులకు వైద్య, ఇతర సేవలు అందించేందుకు సమన్వయం చేసుకోవడంపై ప్రధాని మోదీ, సీడీఎస్ రావత్ చర్చించినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

కొవిడ్ వార్డును అకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 26:: జిల్లా దవాఖానలో కరోనా చికిత్స, ఆక్సిజన్ సమకూర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ యల్. శర్మన్, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ నాగభూషణంను ఆదేశించారు.

సోమవారం ఆయన జిల్లా దవాఖానను సందర్శించారు. కరోనా చికిత్స కోసం రెండో అంతస్తులో స్పెషల్ వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్లను పరిశీలించి కలెక్టర్ వారితో మాట్లాడారు. ప్రజలు అనవసర ఆందోళనకు చెందకుండా ధైర్యంగా ఉండాలన్నారు.

లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేసుకోవాలని కలెక్టర్ వారిని కోరారు. దవాఖానలో నిల్వ ఉన్న ఆక్సిజన్ సిలిండర్లను పరిశీలించారు. ఆక్సిజన్ నిల్వలు వాటి పనితీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎలాంటి అవసరాలు ఉన్నా వెంటనే సంప్రదించాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

నేలకొరిగిన సాహితీ శిఖరం : మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 26: ప్రముఖ పద్య కవి తిరునగరి మృతితో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాహితీ శిఖరం నెలకొరిగినట్లైందని విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. దాశరథి అవార్డు గ్రహీత తిరునగరి రామానుజయ్య మరణం పట్ల ఆయన సంతాపం ప్రకటించారు. సంప్రదాయ సంస్కారాన్ని ఆధునిక విలువలను మేళవించి పద్యాన్ని వచన కవితను సమ ఉజ్జిగా పండించిన తిరునగరి కవితా ధార గొప్పదన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరుకు చెందిన తిరునగరి జిల్లాలో సాహిత్య సేవ రికార్డు ఎప్పటికీ పదిలంగా ఉంటుందన్నారు. సాహిత్య లోకానికి ఆయన మరణం తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు..

హైదరాబాద్ ఏప్రిల్ 26: ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్‌లోని వివిధ బస్తీలలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. డివిజన్‌లోని రామాలయ వీధి బస్తీలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో డ్రైనేజి సమస్యను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బస్తీలలో నూతన పైప్‌లైన్‌లు వేయడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ పొంగిపోర్లుతోందని, ఈ విషయాన్ని స్థానికులు తనదృష్టికి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. బస్తీలలోని సమస్యలను ప్రజలు తమ దృష్టికి తెస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ యువనేత ముఠా జయసింహా తదితరులు పాల్గొన్నారు

కరోనా నిబంధనలు కఠినంగా అమలు చేయండి

హైదరాబాద్ ఏప్రిల్ 26:రాష్ట్రంలో కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్, ములుగు, భూపాల పల్లి జిల్లాలో ప్రజలు కొవిడ్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తూ.. రోగులకు ఇబ్బంది లేకుండా వైద్యం, వ్యాక్సినేషన్ అందేటట్లు చూడాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి తగు సూచనలు చేశారు. జిల్లాలో కరోనా కేసుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కరోనా వ్యాప్తి వేగంగా ఉన్న నేపథ్యంలో అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకుండా కట్టడి చేయాలని సూచించారు.

కరోనా నివారణ చర్యలు పటిష్టంగా చేపట్టాలని, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. ఇదే సమయంలో కరోనా బారిన పడ్డ రోగులకు హాస్పిటల్స్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వెంటిలేటర్లు, ఆక్సిజన్, మందుల కొరత రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

సెలవుల్లో పరీక్షలు, క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు

హైదరాబాద్ ఏప్రిల్ 26:వేసవి సెలవుల్లో కాలేజీలు పరీక్షలు, క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు హెచ్చరించింది. రాష్ట్రంలోని పాఠశాలలు, కాలేజీలకు ఏప్రిల్ 27 నుండి మే 31వ తేదీ వరకు ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటించింది. వేసవి సెలవుల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ క్లాసులు తీసుకోవద్దని ఇంటర్ బోర్డు తెలిపింది. వేసవి సెలవులు ఇచ్చేదే విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసమంది.

ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూస్, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యూకేషన్ అసైన్ మెంట్స్ మార్కులను ఫీజులతో ముడి పెట్టవద్దంది. విద్యార్థులు ఆన్‌లైన్‌లోనూ అసైన్‌మెంట్ సమర్పించవచ్చని తెలిపింది. మే 6 లోపు కాలేజీలు విద్యార్థుల మార్కులు పంపకుంటే చర్యలు తీసుకుంటామంది. ప్రాక్టికల్స్ సాధ్యం కాకుంటే రికార్డ్ ఆధారంగానే మార్కులు అని ఇంటర్ బోర్డు పేర్కొంది.

రేపటి నుంచి కర్నాటక నుంచి ఎపి, తెలంగాణాలకు రాకపోకలు బంద్..

హైదరాబాద్ ఏప్రిల్ 26: కర్నాటకలో కరోనా తీవ్రత మరింత పెరగడంతో రేపటి నుంచి 14 రోజుల పాటు లాక్ డౌన్ ప్రకటించింది ఆ రాష్ట్ర ప్రభుత్వం రేపు ఉదయం ఆరు గంటల నుంచే లాక్ డౌన్ ను అమలు చేయనున్నారు.. ఈ నేపథ్యంలో నిత్యావసర వస్తువులు, అత్యవసర సేవల వాహనాల తప్ప ఇతర రవాణా వాహనాల రాకపోకలను నిషేధించారు.. అంతరాష్ట్ర సర్వీస్ లను సైతం నిషేధించారు.. దీంతో కర్నాటక నుంచి తెలంగాణ, ఎపికి వచ్చే అన్ని ప్రయాణ వాహనాల రాకపోకలు నేటి అర్ధరాత్రి నుంచే నిలిచిపోనున్నాయి.. లాక్ డౌన్ ప్రకటనతో బెంగుళూరు లోని ఐటి కంపెనీలలో పని చేసే తెలుగువారితో అత్యధికులు తమ తమ తమ స్వస్థలాలకు పయనమయ్యారు.. బోర్డర్ వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి కొవిడ్ పరీక్షలు చేసిన అనంతరమే వారితో వదులుతున్నారు.. అలాగే తెలంగాణ, ఎపికి వస్తున్న వారంతా తమ వెంటనే కరోనా పరీక్ష నెగిటివ్ సర్టిఫికెట్ ఉంటేనే అనుమతిస్తామని అధికారులు తేల్చి చెప్పారు..

1 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులను ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్ ఏప్రిల్ 26: ఒకటో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. కొవిడ్ దృష్ట్యా పరీక్షలు లేకుండానే ప్రభుత్వం విద్యార్థులను ప్రమోట్ చేసింది. అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి. కొవిడ్ సంక్షోభం కారణంగా ఏప్రిల్ 27 నుండి మే 31వ తేదీ వరకు అన్ని స్కూళ్లు, కాలేజీలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్లు రద్దు

హైదరాబాద్ ఏప్రిల్ 26: దేశంలో కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లను జూన్ 1 వరకు రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. సికింద్రాబాద్-కర్నూలుఎక్స్‌ప్రెస్ రైలును ఏప్రిల్ 28 నుంచి మే 31వరకు, కర్నూలు-సికింద్రాబాద్ రైలును ఏప్రిల్ 29 నుంచి జూన్ 1 వరకు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఇక మైసూర్-రేణిగుంట ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఏప్రిల్ 30 నుంచి మే 28 వరకు, రేణిగుంట-మైసూర్ ఎక్స్‌ప్రెస్ సర్వీసును మే 1 నుంచి మే 29వరకు, సికింద్రాబాద్-ముంబై ఎల్‌టీటీ సర్వీసును ఏప్రిల్ 30 నుంచి మే 28 వరకు నిలిపివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది

చరిత్రలో నేటినిజం



పరిశుభ్రతతోనే రోగాలు దూరం..

హైదరాబాద్ ఏప్రిల్ 26: పరిశుభ్రతతోనే ప్రజలు రోగాల బారినపడకుండా ఉంటారని, మన చుట్టు ఉన్న పరిసరాలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డివిజన్‌లోని రత్నానగర్, సత్యానగర్ బస్తీలలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మలేరియా దోమల వల్ల వస్తుందని మన చుట్టు ఉన్న పరిసరాలలో చెత్త చెదారం చేరకుండా పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు చేరే అవకాశం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్టే మన పరిసరాలు, మన వీధులు కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు మహేశ్, లక్ష్మణ్, ఈశ్వర్, కిశోర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో లాక్ డౌన్ తప్పదా?

హైదరాబాద్ ఏప్రిల్ 26:ప్రస్తుతం వైద్యం పూర్తిస్థాయిలో చేస్తున్నా.. టెస్టింగ్ కిట్లు పూర్తిస్థాయిలో సరిపోని పరిస్థితి నెలకొనడం, పాజిటివ్‌లు కూడా జనం మధ్యలో సాధారణంగా తిరుగుతూ సులువుగా ఇతరులకు వ్యాప్తి చేస్తుండడంతో కట్టడిచేయడం సాధ్యంకావడం లేదు. ముందు కరోనాను ఇళ్ళలో కట్టడిచేస్తే, ప్రజల కదలికలను నియంత్రిస్తే.. మరణాల సంఖ్యను తగ్గించుకోగలమని సూచనలు అందుతున్నాయి.

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నైట్‌కర్ఫ్యూ ప్రసక్తే లేదు.. లాక్‌డౌన్ ఉండదు అంటూ.. పదేపదే ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం కరోనా తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నైట్‌కర్ఫ్యూ అమలుచేస్తోంది. కర్ఫ్యూ అమలు తర్వాత కూడా కేసుల సంఖ్య తగ్గకపోగా, మరింత పెరిగింది. ప్రస్తుతం కేసుల సంఖ్య 8 వేల మార్కును దాటగా, నేడో.. రేపో ఇది పదివేల మార్క్‌ను తాకుతుంది. ఇంక అనధికారికంగా ఉన్న కేసులు, సొంత వైద్యం చేసుకుంటున్న రోగులు.. ఇందుకు ఎన్నోరెట్లు. ఇక మృతుల సంఖ్య అధికారికంగానే.. ఆదివారం 38మంది చనిపోయినట్లు ప్రకటించగా, గాంధీ ఆస్పత్రి, నిమ్స్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజూ వందమందికి పైగానే చనిపోతున్నారు. గాంధీతో పాటు టిమ్స్‌లోనూ.. ప్రతిరోజూ పెద్దసంఖ్యలో చనిపోతున్నారు. ఆస్పత్రికి చేరేలోపే పోతున్న ప్రాణాలు కోకొల్లలు. ఆక్సిజన్ కొరత, మందుల కొరత, వెంటిలేటర్లు, బెడ్లకొరతతో వైద్యరంగంపై.. ఆస్పత్రులు, డాక్టర్లు, వైద్యసిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పెరుగు తోంది. ఇంకా కేసుల సంఖ్య పెరుగుతుందని.. మే 10 నాటికి పీక్స్‌కు చేరుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇపుడున్న డిమాండ్‌నే తట్టుకోలేని పరిస్థితి ఉండగా, కేసుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతూ పోతుంటే కళ్ళముందే చనిపోతున్నా నిస్సహాయంగా ఏం చేయలేని స్థితికి డాక్టర్లు చేరుకుంటారని, వైద్యసిబ్బందిపై ఒత్తిడి తగ్గించి ప్రజల ప్రాణాలు కాపాడాలంటే.. కఠిన లాక్‌డౌనే శరణ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పరిస్థితి చేయిదాటిపోకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఢిల్లి, తమిళనాడు, బెంగుళూరు వంటి ప్రాంతాల్లో పరిస్థితులు క్షీణించాయి. ఆయా ప్రాంతాలతో పోలిస్తే.. తెలంగాణ పరిస్థితి బెటర్. కానీ మహమ్మారి వేగంగా.. విస్తరిస్తున్న దృష్ట్యా మహారాష్ట్ర, ఢిల్లిలు ఎదుర్కొంటున్న పరిస్థితి రావొద్దంటే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కఠిన లాక్‌డౌనే మేలని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు, వీటిపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్లు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. బెంగాల్ ఎన్నికల తర్వాత లాక్‌డౌన్‌పై కేంద్రం కూడా నిర్ణయం తీసుకోవొచ్చన్న చర్చ జరుగుతోంది. వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేస్తూనే.. కఠినంగా లాక్‌డౌన్ అమలుచేయాలన్న సూచనలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రభుత్వస్థాయిలో పలు ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. లాక్‌డౌన్ కారణంగా.. ప్రజల ఉపాధి అవకాశాలు దెబ్బతినడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి కూడా తీవ్రంగా గండిపడుతుంది. ప్రజల ప్రాణాలకంటే డబ్బు ముఖ్యం కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ తరచూ చెబుతుంటారు. ఆర్థికంగా దెబ్బపడ్డా.. వ్యవసాయరంగ పురోగతి, గ్రామీణ తెలంగాణ దన్నుతో తెలంగాణ వేగంగా కోలుకోగలదని, పూర్వపుఫామ్‌ను సులువుగా సాధించగలదని గత అనుభవాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో.. కరోనా కట్టడికి లాక్‌డౌన్ మెరుగైన పరిష్కారంగా సర్కారు భావిస్తోంది. ప్రస్తుతం వైద్యం పూర్తిస్థాయిలో చేస్తున్నా.. టెస్టింగ్ కిట్లు పూర్తిస్థాయిలో సరిపోని పరిస్థితి నెలకొనడం, పాజిటివ్‌లు కూడా జనం మధ్యలో సాధారణంగా తిరుగుతూ సులువుగా ఇతరులకు వ్యాప్తి చేస్తుండడంతో కట్టడిచేయడం సాధ్యంకాలేదు. ముందు కరోనాను ఇళ్ళలో కట్టడిచేస్తే, ప్రజల కదలికలను నియంత్రిస్తే.. మరణాల సంఖ్యను తగ్గించుకోగలమని సూచనలు అందుతున్నాయి. ప్రజలకు ప్రస్తుతం కరోనాపై పూర్తి అవగాహన వచ్చిందని, స్వల్ప లక్షణాలు ఉన్నవారు ఇళ్ళకే పరిమితమవుతున్నారని.. సీరియస్ అయినవారే ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారని వైద్య శాఖ వర్గాలు కూడా చెబుతున్నాయి. కఠిన లాక్‌డౌన్ వల్ల కేసుల సంఖ్య ఖచ్చితంగా నియంత్రించబడుతుందని, మరణాల సంఖ్య క్రమంగా తగ్గుతుందని.. ఆస్పత్రులలో చేరుతున్న వారికి సకాలంలో వైద్యం చేయగలుగు తారని సూచనలు అందుతున్నాయి. ప్రస్తుతం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎంపీ సంతోష్ వంటి ప్రముఖులు కూడా కరోనా ప్రభావానికి గురి కాగా, ఏప్రిల్ 30 తర్వాత లాక్‌డౌన్ అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఈనెల 30తో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు ముగియనుండగా, మే 1లేదా 3 నుండి లాక్‌డౌన్‌కు అవకాశాలు న్నాయని బెట్టింగ్‌లు కూడా జోరుగా జరుగుతున్నాయి. కఠిన లాక్‌డౌన్, పాజిటివ్‌లకు సీరియస్ కేసులకు వైద్యం, వ్యాక్సినేషన్ నిరాటంకంగా కొనసాగించడం.. ఈ మూడింటికి సంబంధించి రకరకాల ప్రతిపాదనలు, ప్రత్యామ్నాయాలు ప్రభుత్వం వద్ద చర్చల దశలో ఉన్నాయి. త్వరలోనే దీనిపై చర్చ జరగనుంది. ఇప్పటికే రూ.2500 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఫ్రీ వ్యాక్సిన్ ఇవ్వాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం మే1 తర్వాత దీనిని ఎలా కొనసాగించాలి.. లాక్‌డౌన్ ఉంటే ఎలా.. లేకుంటే ఎలా.. ప్రజలను కట్టడి చేయడం ఎలా వంటి అంశాలను పరిశీలిస్తోంది.

మాస్కులు ధరించకపోతే శిక్ష తప్పదు..

కరీంనగర్. ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి):ప్రజలు మాస్కులు ధరించకుండా బయటి ప్రాంతాల్లో సంచరిస్తే శిక్ష తప్పదని ట్రాఫిక్ సీఐ అనిల్ హెచ్చరించారు. పట్టణంలోని కమాన్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబరు ప్లేటు లేని వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. మాస్కులు ధరించని వారికి కూడా జరిమానాలు వేశారు. మాస్కు ధరించకపోతే జరిమానా తోపాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. కరోనా నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ వ్యాప్తం గా సార్వజనిక ఆరోగ్య సదుపాయాల వద్ద 551 పిఎస్ఎ ఆక్సీజన్ ఉత్పత్తి ప్లాంటుల ను పిఎమ్ కేర్స్ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది

హైదరాబాద్ ఏప్రిల్ 26:ఆసుపత్రుల కు ఆక్సీజన్ అందుబాటు ను పెంచాలన్న ప్రధాన మంత్రి ఆదేశానికి అనుగుణం గా దేశం లోని సార్వజనిక ఆరోగ్య సదుపాయాల ఆవరణల లో 551 అచ్చమైన ప్రెశర్ స్వింగ్ అడ్ సార్ప్ శన్ (పిఎస్ఎ) మెడికల్ ఆక్సీజన్ జనరేశన్ ప్లాంటుల ను ఏర్పాటు చేయడానికి పిఎమ్ కేర్స్ ఫండ్ సూత్రరీత్యా ఆమోదాన్ని తెలిపింది. ఈ ప్లాంటుల ను సాధ్యమైనంత త్వరగా పనిచేయించడం ప్రారంభించాలి అంటూ ప్రధాన మంత్రి ఆదేశించారు. ఈ ప్లాంటు లు జిల్లా స్థాయి లో ప్రాణవాయువు లభ్యత ను పెద్ద ఎత్తున పెంచడానికి తోడ్పడుతాయి అని ఆయన అన్నారు.

ఈ ప్లాంటుల ను అచ్చం గా వివిధ రాష్ట్రాలలోని, వివిధ కేంద్ర పాలిత ప్రాంతాల లోని జిల్లా ప్రధాన కేంద్రాల లో గుర్తించిన ప్రభుత్వ ఆసుపత్రుల లో నెలకొల్పడం జరుగుతుంది. సేకరణ ను ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా చేపట్టడం జరుగుతుంది.

పిఎమ్ కేర్స్ ఫండ్ ఈ సంవత్సరం లో ఇంత వరకు దేశం లోని సార్వజనిక ఆరోగ్య సదుపాయాల ఆవరణల లో అదనం గా 162 ప్రెశర్ స్వింగ్ అడ్ సార్ప్ శన్ (పిఎస్ఎ) మెడికల్ ఆక్సీజన్ జనరేశన్ ప్లాంటుల ను ఏర్పాటు చేయడం కోసం 201.58 కోట్ల రూపాయల ను కేటాయించింది.

జిల్లా ప్రధాన కేంద్రాల లో గల ప్రభుత్వ ఆసుపత్రుల లో పిఎస్ఎ ఆక్సీజన్ జనరేశన్ ప్లాంటుల ను ఏర్పాటు చేయడం లోని ప్రధాన ఉద్దేశ్యమల్లా సార్వజనిక ఆరోగ్య వ్యవస్థ ను మరింతగా పటిష్టపరచడమూ, ఈ ఆసుపత్రులన్నీ అక్కడిక్కడే ఆక్సీజన్ తయారీ సామర్థ్యాన్ని సంతరించుకొనేటట్టు చూడడమూను. ఆ తరహా ఇన్-హౌస్ కేప్టివ్ ఆక్సీజన్ జనరేశన్ ఫెసిలిటీ ఆ వైద్యశాలల్లోని రోజు వారీ మెడికల్ ఆక్సీజన్ అవసరాలను, జిల్లా వారీ గా దైనందిన మెడికల్ ఆక్సీజన్ అవసరాల ను తీర్చగలుగుతుంది. దీనికి తోడు, ఈ లిక్విడ్ మెడికల్ ఆక్సీజన్ (ఎల్ఎమ్ఒ) స్థానిక ఆక్సీజన్ ఉత్పత్తి కి అదనం గా కూడా ఉపయోగపడుతుంది. అటువంటి విధానం జిల్లాల లోని ప్రభుత్వ దవాఖానా లు ప్రాణవాయువు సరఫరాల లో ఆకస్మిక అంతరాయాన్ని ఎదుర్కోకుండా చూడడానికి పూచీ పడడమే కాకుండా కోవిడ్-19 రోగుల తో పాటు ఆ రకమైన సహాయం అవసరమయ్యే ఇతర రోగుల ను సైతం సంబాళించడానికి గాను అవాంతరాలు ఎదురవని రీతి లో ఆక్సీజన్ సరఫరా ను చాలినంత మేరకు అందుబాటు లో ఉంచేందుకు కూడాను సాయపడగలుగుతుంది.

ప్రతికూల పరిస్థితులకు ఎదురీదుతూ రైతులు, వ్యవసాయ కూలీలు చెమటోడ్చి అందరి ఇళ్ళకు ఆహారం చేరేందుకు శ్రమిస్తున్నారు

హైదరాబాద్ ఏప్రిల్ 26: ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రస్తుత మహమ్మారి నేపథ్యంలో, మన ఇళ్ళకు ఆహారం సజావుగా చేరేందుకు ప్రతికూల పరిస్థితులకు ఎదురీదుతూ రైతులు, వ్యవసాయ కూలీలు చెవ ఒటోడ్చి శ్రమిస్తున్నారు. వారి మౌన కృషి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమయా నికూల జోక్యంతో వంట కోత కార్యకలాపాలలో అతి తక్కువ లేదా అసలు ఎటువంటి ఆటంకాలు లేకుం డా పోయాయి. ఈ సానుకూల చర్యల ఫలితంగా, రబీ పంట కోత అనుకున్న ట్టుగా సాగుతోంది, ఈ క్రమంలో రైతులకు లబ్ధి చేకూర్చేలా అనుకున్న సమయానికి సేకరణ జరుగుతోంది.

రబీ వంట కాలంలో దేశ వ్యాప్తంగా మొత్తం 315.80 లక్షల హెక్టార్లలో నాటిన గోధుమలలో దాదాపు 81.55% ఇప్పటికే కోతలు జరిగాయి. రాష్ట్రవారీ కోతలు కూడా పెరిగి, రాజస్థాన్‌లో 99%, మధ్య ప్రదేశ్‌లో 96%, ఉత్తర్ ప్రదేశ్‌లో 80%, హర్యానాలో 65%, పంజాబ్ లో 60%వరకూ పూర్తయ్యాయి. హర్యానా, పంజాబ్, యూపీలలో కోతలు జోరుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమం ఏప్రిల్ 2021 మాసాం తానికి పూర్తవుతుందని భావిస్తున్నారు.

మొత్తం 158.10 లక్షల హెక్టార్లలో నాటిన పప్పు ధాన్యాలలో కందులు, పెసలు, అల్చందల వంటి కాయధాన్యాలు, మినుములు, పెసరపప్పు, బఠాణీ కోతలు పూర్తి అయ్యాయి.

మొత్తం 48.52 లక్షల హెక్టార్లలో నాటిన చెరుకులో (చెరుకు సీజన్ 2020-2021), ఛత్తీస్‌గఢ్, కర్నాటక, తెలంగాణలలో కోతలు పూర్తి అయ్యాయి. ఇక, ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ లో 92-98% వరకు పూర్తయ్యాయి. ఉత్తర్ ప్రదేశ్‌లో కోతలు 84% పూర్తయ్యాయి, ఈ కార్యక్రమం మే 2021 మధ్యవరకూ సాగనుంది.

ఇక, ఆంధ్రప్రదేశ్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, కర్నాటక, కేరళ, ఒడిషా, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో మొత్తం 45.32 లక్షల హెక్టార్లలో నాటిన వరి పంటలో 18.73 లక్షల హెక్టార్లలో కోతలు పూర్తి అయ్యాయి. మిగిలినది కోతల దశలో ఉంది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో రబీ వరపంట కోతలు దాదాపు పూర్తయ్యాయి.

నూనె గింజల పంటల విషయానికి వస్తే, 70 లక్షల హెక్టార్లలో వేసిన ఆవ పంటకోతలు రాజస్థాన్, యుపి, ఎంపి, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, అస్సాంలలో 100% పూర్తయింది. హర్యానాలో దాదాపుగా (99.95%) పూర్తి కాగా, పంజాబ్‌లో 77% కోతలు పూర్తి అయ్యాయి. దాదాపుగా 7.34 లక్షల హెక్టార్లలో వేసిన వేరుశనగ పంటలలో 62.53% కోయడం జరిగింది.

కనుక, పంట కోతలు దాదాపుగా అనుకున్న సమయానికి పూర్తి అవుతున్నాయి, ఈ క్రమంలో రైతుల కృషిని గుర్తించి, ప్రశంసించాల్సిన అవసరం ఉంది.

కోవిడ్-19 కేసుల పెరుగుదలపై పోరాడటానికి పౌరపాలన సంస్థలకు అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్న డీపీఎస్‌యు, ఓఎఫ్‌బీలు

హైదరాబాద్ ఏప్రిల్ 26:దేశ వ్యాప్తంగా ఇటీవల కోవిడ్-19 కేసులు పెరుగుతుండడానికి వ్యతిరేక పోరాడటంలో.. రాష్ట్ర ప్రభుత్వాలు/ పౌర పాలన సంస్థలకు కేంద్రం ఆధ్వర్యంలో పని చేస్తున్న రక్షణ రంగ సంస్థలు (డీపీఎస్‌యు), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్ (ఓఎఫ్‌బీ) అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్నాయి.

ఇటీవల రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో సూచించిన విధంగా

ప్రస్తుత సంక్షోభ సమయంలో డీపీఎస్‌యు, ఓఎఫ్‌బీలు రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సమన్వయంతో పౌరులకు సేవలను అందిస్తున్నాయి.

దూసుకుపోతున్న హెచ్ఏఎల్..

కర్ణాటకలోని బెంగళూరులో గల హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఏర్పాటు చేసిన ఐసీయు, ఆక్సిజన్, వెంటిలేటర్ సపోర్ట్‌తో కూడిన 180 పడకల కోవిడ్ కేర్ సెంటర్ రోగులకు సేవలను అందిస్తోంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద డీపీఎస్‌యు బెంగళూరులో మరో 250 పడకల సౌకర్యాన్ని కూడా సిద్ధం చేసి స్థానిక మునిసిపల్ శాఖ అధికారులకు అప్పగించింది. ఒడిశాలోని కొరాపుట్‌లో 70 పడకల సౌకర్యం, మహారాష్ట్ర నాసిక్‌లో 40 పడకల ఆసుపత్రి కూడా పని చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో 250 పడకల కోవిడ్ కేర్ సదుపాయాన్ని ఏర్పాటు చేసే పనిని కూడా హెచ్ఏఎల్ చేపట్టింది. ఇది మే నెల మొదటి వారంలో ఇది అందుబాటులోకి రాగలదని అంచనా. దీనికి తోడు బెంగళూరు, లక్నోలో మరిన్ని వెంటిలేటర్లతో పాటుగా ఆక్సిజన్ పాయింట్లను అందించాలని హెచ్ఏఎల్ యోచిస్తోంది.

మేము సైతం అంటోన్న ఓఎఫ్‌బీ..

మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, తమిళ నాడు, తెలంగాణ, ఒడిశా, ఉత్తరాఖండ్‌లోని 25 ప్రదేశాలలో ఆక్సిజన్ పడకలతో కూడిన కోవిడ్ సంరక్షణ సేవలను ఓఎఫ్‌బీ అందిస్తోంది. కోవిడ్-19 సంరక్షణ కోసం ఇది ప్రస్తుతం ఉన్న బలగంలో దాదాపు 60 శాతాన్ని కేటాయించింది. మొత్తం 1,405 నుండి 813 పడకలను ఇప్పుడు కోవిడ్ రోగులకు కేటాయించింది. పుణె, అంబర్‌నాథ్, నాగ్‌పూర్, భండారా, చందా, వరంగన్, మహారాష్ట్రలోని భూసావాల్, పశ్చిమ బెంగాల్ ఇషాపూర్ మరియు కోల్‌కతాలలో ఈ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. కోవిడ్ సంరక్షణ కోసం ఓఎఫ్‌బీ తన సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చిన ఇతర ప్రదేశాలు ఇలా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ (2), షాజహాన్‌పూర్ (1), మురద్ నగర్ (1); మధ్య ప్రదేశ్‌లో జబల్‌పూర్ (3), ఇటార్సి (1), కట్ని (1); తమిళనాడులో అవడి (1), అరువాంకాడు (1), తిరుచిరవ్పల్లి (1); తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ (1); ఉత్తరాఖండ్‌లో డెహ్రాడూన్ (1), ఒడిశాలో బాద్మల్ (1)లు ఈ జాబితాలో ఉన్నాయి.

ఇతర సంస్థలు కూడా..

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), బీఈఎమ్ఎల్ లిమిటెడ్, హెచ్ఏఎల్, మజాగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్), గార్డెన్ రీచ్ షివ్ బిల్డర్స్ ఒ ఇంజినీర్స్ (బీఆర్ఎస్ఈ) లిమిటెడ్, మిథాని వంటి అనేక డీపీఎస్‌యు సంస్థలు సీఎస్ఆర్ కింద స్థానికంగా వివిధ రాష్ట్రాలతో కలిసి పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులకు అందించడానికి వీలుగా.. ఆక్సిజన్ ప్లాంట్ల సమీకరించి అందించడాన్ని వేగవంతం చేశాయి.

ఊరటనిస్తోన్న ప్రభుత్వ సహాయం..

ఆదిలాబాద్, ఏప్రిల్ 26: కరోనా నేపథ్యంలో పాఠశాలలు మూసివేయబడ్డాయి. దాంతో ప్రైవేట్ విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి కష్టాలు వచ్చిపడ్డాయి. ఆదుకునే ఆపన్న హస్తాలకే ఎదురు చూస్తున్న వేతన జీవులకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సహాయం కొంత ఊరటనిచ్చింది. బియ్యంతో పాటు నగదు సహాయాన్ని ఈ నెల నుండి అమలులోకి తీసుకురావడంతో పాటు పంపిణి చేస్తుండడంతో వారిలో మనోనిబ్బరాన్ని కలుగచేసింది. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు బోధన, బోధనేతర సిబ్బంది దాదాపు 2,018 మంది వున్నట్టు సంబందిత అధికారులు గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రైవేట్ బోధన సిబ్బంది వివరాలను ఆయా మండలాల విద్యాధికారులు.. సిబ్బంది బ్యాంక్ అకౌంట్ లు, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి రాష్ట్ర విద్యాశాఖకు గడువులోగానే పంపించారు. అయితే సర్కార్ ఇచ్చిన హామి మేరకు సిబ్బందికి ఆర్థిక సహాయాన్ని ముందుగా ఈ నెల 19 నుండే బ్యాంక్ ఖాతాలో జమచేయడంతో వారి కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. అర్హులైన ప్రతి బోధన, బోధనేతర సిబ్బంది ఖాతాలో రెండు వేల రూపాయలు నగదు జమతో పాటుగా సమీప రేషన్ షాపుల్లో 25 కిలోల బియ్యం పంపిణి చేస్తుండడంతో బడుగుజీవుల కుటుంబాల్లో సంతోషాలు నిండుకున్నాయి. అందివస్తున్న సహాయం కొండంత అండగా వారు.. వారి కుటుంబ సభ్యులుతలుస్తున్నారు. కరోనా తీవ్రత తగ్గి, పాఠశాలలు పునరుద్ధరించే వరకు ఈ సహాయం అందిరానుండడం, ఆపద సమయంలో సర్కార్ అందించే కొద్ది సహాయమైన వారిలో కొండంత మనోధైర్యాన్ని కలుగచేస్తుందనడంలో అతిశయోక్తికాదు.

పలు మండలాల్లో లబ్ధిదారులు

ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పలు మండలాల్లో వున్న లబ్దిదారులు ఈ నెల నుండే నగదుతో పాటు బియ్యం సైతం అందుకునే వారు దాదాపు 2,018 వుండగా వారిలో 115 మంది

నాన్ టీచింగ్ వున్నట్టు సమాచారం. బెల్లంపల్లి మండలంలో 222 మంది లబ్దిదారులు, భీమినిలో 10, భీమారం 14, చెన్నూర్ 129, దండేపెల్లి 88, హాజీపూర్ 80, జైపూర్ 27, జన్నారం 122,కన్నెపెల్లి 24, కాసిపేట 20, కోటపెల్లి 5, లక్షెట్టిపెట 131, మంచిర్యాల 670, మందమర్రి 730, నస్పూర్ 189, నెన్నెల 9, తాండూర్ 66, వేమనపెల్లి మండలంలో 15 మంది లబ్దిదారులుగా సహాయాన్ని అందుకుంటున్న వారిలో వున్నారు. ఈ నేపధ్యంలో పలు మండలాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు అబ్దిదారులకు ప్రభుత్వ రేషన్ షాపుల్లో బియ్యం పంపిణిని కార్యక్రమాన్ని చేపట్టారు. కరోనా మహమ్మారి అన్ని వర్గాల వారిని కబలిస్తోంది. ఈ విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు కోవిడ్ నిబ్బంధనలు తప్పక పాటించాల్సిన సామజిక బాధ్యత వుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పలువురు తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ..

ఆదిలాబాద్, ఏప్రిల్ 26: మండలం పెద్దనపెల్లి నాయకపుగూడెం గ్రామంలోని వాలీబాల్ క్రీడాకారులకు స్థానిక సర్పంచ్ వేముల కృష్ణ క్రీడా దుస్తులతో పాటు వాలీబాల్ ఆట వస్తువులను అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన తండ్రి వేముల గౌరయ్య, అన్న వేముల సదానందంల జ్ఞాపకార్థం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా సామాగ్రిని అందించినట్టు తెలిపారు. యువకులు చెడు వ్యసనాల వైపు మరలకుండా మంచి క్రీడా స్ఫూర్తితో పలు పోటీల్లో పాల్గొని రాణించాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు భైరగోని సిద్దయ్య, వార్డ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సింగరేణి ఐసోలేషన్ సేవలను వినియోగించుకోండి..

ఆదిలాబాద్, ఏప్రిల్ 26: సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ కేంద్రంలో సేవలను నియోజకవర్గంలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు. నియోజకవర్గంలో బెల్లంపల్లి, తాండూరు, వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, కాసిపేట మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పాజిటీవ్ కేసులు ఎక్కువ సంఖ్యలో నమోదవుతున్న కారణంగా అనుమానం వచ్చిన ప్రతీఒక్కరు ర్యాపిడ్ టెస్టులు చేయించుకోవాలని సూచించారు. కరోనా పట్ల అవగాహన కల్పించకపోవడంతో కాసిపేట మండలంలోని రేగులగూడలో 56 మంది ఆదివాసీలకు కరోనా వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు కళ్లు తెరిచి మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల ప్రజలకు కరోనా ర్యాపిడ్ టెస్టులు నిర్వహించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందిని పెంచాలని, మారుమూల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా బెల్లంపల్లి ఐసోలేషన్ కేంద్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వెంటిలేటర్లను వినియోగించేందుకు సరిపడా టెక్నీషియన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన ఆసుపత్రి సిబ్బందికి మరిన్ని పీపీఈ కిట్లను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా మాస్కు ధరిస్తూ భౌతిక దూరం పాటిస్తూ, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేసుకుంటూ కరోనా బారీన పడకుండా ఉండాలని సూచించారు.

సీనియర్ ఐఐఎస్ అధికారి మణికాంత్ ఠాకూర్ కరోనాతో కన్నుమూత

హైదరాబాద్ ఏప్రిల్ 26:సీనియర్ ఐఐఎస్ అధికారి మణికాంత్ ఠాకూర్, కరోనా ఇన్ఫెక్షన్ కారణంగా ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని సఫ్దార్‌జంగ్ ఆసుపత్రిలో ఆయన కన్నుమూశారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో మీడియా విభాగం అధిపతిగా శ్రీ ఠాకూర్ సేవలు అందించారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ; బ్యూరో ఆఫ్ ఔట్‌రీచ్ ఒకమ్యూనికేషన్; ఆల్ ఇండియా రేడియో ఒ దూరదర్శన్ వార్తల సేవల విభాగంలో వివిధ హోదాల్లో 30 ఏళ్లపాటు పని చేశారు. ఆల్ ఇండియా రేడియో ఒ దూరదర్శన్ వార్తల విభాగంలో రిపోర్టింగ్ అధిపతి హోదాలో ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించారు.

శ్రీ మణికాంత్ ఠాకూర్ మరణం పట్ల కేంద్ర సమాచార, ప్రసార శాఖ; ఆల్ ఇండియా రేడియో ఒ దూరదర్శన్ విభాగం; ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశాయి.

కరోనా పోరాడుతూ రిషికేష్ ఎయిమ్స్‌లో ఈ నెల 18వ తేదీన తుదిశ్వాస విడిచిన మరో ఐఐఎస్ అధికారి, ఉత్తరాఖండ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ నరేంద్ర కౌశల్‌ను కూడా ఐఐఎస్ సమాజం స్మరించుకుంది.

రానున్న 24 గంటల్లో 140 మెట్రిక్ టన్నుల ద్రవ ఆక్సిజన్‌ను సరఫరా చేయనున్న భారతీయ రైల్వే

హైదరాబాద్ ఏప్రిల్ 26:యుద్ధప్రాతిపదికన చర్యలను చేపడుతోంది. ఇందులో భాగంగా భారతీయ రైల్వే సంస్థ వచ్చే 24 గంటల్లో 140 మెట్రిక్ టన్నుల ద్రవ ఆక్సిజన్‌ను సరఫరా చేయనుంది. ప్రస్తుతం, 9 ట్యాంకర్లు ఇప్పటికే రవాణాలో ఉన్నాయి, వీటిలో 5 ఈ రాత్రికి లక్నోకు చేరుకుంటాయి. బోకారో నుండి ఇప్పటికే ప్రారంభమైన మరో 4 ఎల్ఎమ్ఓ కంటైనర్లు.. రేపు ఉదయం లక్నోకు చేరుకుంటాయి.

ఇప్పటివరకు, ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ముంబై నుండి వైజాగ్ మధ్య నాగ్‌పూర్ మీదుగా నాసిక్ మరియు లక్నో నుండి బోకారో అక్కడి నుండి తిరిగి వస్తూ సేవలందిస్తున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 150 టన్నుల ద్రవ ఆక్సిజన్ కలిగిన దాదాపు 10 కంటైనర్లను రైలు మార్గంలో రవాణా చేశారు. ప్రస్తుతం 9 ట్యాంకర్లు ఇప్పటికే ప్రయాణంలో ఉన్నాయి. వీటిలో 5 ఈ రాత్రికి లక్నోకు చేరుకుంటాయి. బోకారో నుండి ఇప్పటికే ప్రారంభమైన మిగిలిన 4 ఎల్ఎమ్ఓ కంటైనర్లు ఈ ఉదయానానికి లక్నోకు చేరుకుంటాయి. 4 ట్యాంకర్లతో కూడిన (సుమారు 70 మెట్రిక్ టన్నుల ఎల్ఎంఓ) ఒక ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రైలు.. ఈ రాత్రి ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గడ్ నుండి ఢిల్లీకి బయలుదేరుతుంది. మరోవైపు రోడ్ ట్యాంకర్లను పొందాలని భారత రైల్వే ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరింది. దుర్గాపూర్ నుండి ఢిల్లీ వరకు కంటైనర్ వ్యాగన్లపై ఆక్సిజన్ కంటైనర్లను తరలించడానికి భారత రైల్వే కూడా సిద్ధంగా ఉంది.

మహారాష్ట్రకు ఎక్కువ లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ పంపిణీ చేసేందుకు గాను భారతీయ రైల్వే జామ్‌నగర్ నుండి ముంబయికి, నాగ్‌పూర్ / పుణె నగరాలకు విశాఖపట్టణం / అంగుల్ నుండి ఆక్సిజన్ రవాణా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. తెలంగాణకు లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను అందించడానికి భారత రైల్వే అంగుల్ నుండి సికింద్రాబాద్ వెళ్లే మార్గాన్ని కూడా రూపొందించి సిద్ధం చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం, ఖాళీగా వస్తున్న రైళ్ల ద్వారా అంగుల్ నుండి విజయవాడకు లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను రవాణా చేయాలని భారత రైల్వే యోచిస్తోంది. మధ్యప్రదేశ్ కోసం లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ రవాణాకు భారత రైల్వే జంషెడ్‌పూర్ నుండి జబల్పూర్ వెళ్లే మార్గాన్ని మ్యాప్ చేసింది. లిక్విడ్ ఆక్సిజన్ రవాణా క్రయోజెనిక్ కార్గోగా ఉండటం వలన గరిష్ట వేగం, గరిష్ట త్వరణం, క్షీణత, ద్రవ ఆక్సిజన్ ట్యాంకర్ల లభ్యత, ర్యాంప్లను లోడ్ చేయడం వంటి లోడింగ్ పరిమితులు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని రవాణా చర్యలు చేపట్టాల్సి వస్తోంది. మ్యాపింగ్ మార్గం వెంట లభించే గరిష్ట అనుమతుల్ని కూడా (ఎందుకంటే వివిధ ఆర్‌యుబీలు మరియు ఎఫ్ఓబీల నేపథ్యంలో) భారతీయ రైల్వే పరిగణనలోకి తీసుకొని పనిచేస్తోంది.

ప్రైవేటు లెక్చరర్లను ఆదుకోవాలి..

కరీంనగర్. ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి): తమపై వివక్షను వీడి ఆదుకోవాలని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్‌కుమార్ కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణకు వినతిపత్రం సమర్పించారు. లాక్‌డౌన్ కారణంగా ఏడాదిగా వేతనాలు సక్రమంగా అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని, లెక్చరర్లు, బోధనేత సిబ్బందిని ప్రభుత్వం ఆదుకునేలా దృష్టి సారించాలని కోరారు. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రైవేటు టీచర్లకు అందించే సహాయం మాదిరిగా కళాశాలల్లో పని చేసే లెక్చరర్లకు రూ. 5వేలు నెల నెల అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ పోకల నాగయ్య, సలహాదారు బండారు సురేశ్, రమేశ్, రవీందర్, సతీష్, శ్రీధర్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన సీఎం కేసీఆర్ - వినోద్‌కుమార్

కరీంనగర్. ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి): ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి కేసిఆర్ సముచిత స్థానం కల్పించారని, దేశ, విదేశాలల్లో వ్యాపార రంగంలో అగ్రగ్రామిలో నిలిచినవారు ఆర్యవైశ్యులేనని ఇది జగమెరిగిన స త్య మని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన పల్లి వినోద్‌కుమార్‌అన్నారు. వరం గల్‌లోని సుశీల్ గార్డెన్‌లో మాజీ మేయర్ డా. గుండా ప్రకాష్‌రావు అధ్యక్షతన జిల్లా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర హస్తకళల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్, మాజీ ఎంపీ గుండు సుధారాణి, మాజీ జీహె చ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను హాజరై నా రు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి వినోద్ కు మార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు గతంలో ఏ ప్రభు త్వాలు ఇవ్వనటువంటి ప్రాముఖ్యతను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చారని, రాష్ట్ర ంలో ఒక ఎమ్మెల్సీ, ఒక మేయర్, నాలుగు కార్పొరేషన్ చైర్మన్‌ల పదవులను కేటాయించారన్నారు. అభివృద్ధి వైపు ఆలోచించే వర్గం ఆర్యవైశ్యులేనని, అంతర్జాతీయ స్థా యిలో వర్తక, వాణిజ్యరంగాల్లో ఆరితేరినవారు ఆర్య వైశ్యులేనని గుర్తుచేశారు. ప్రస్తుతం వరంగల్ నగ రంలోని 66 డివిజన్లకుఎన్నికలకు జరుగుతున్నా య ని, డివిజన్లల్లోని తెరాస అభ్యర్థులను గెలిపించాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమ్మే ళానికి హాజరైన 29వ డివిజన్ తెరాస అభ్యర్థి గుండు సుధారాణి, 22వ డివిజన్ అభ్యర్థి గందే కల్పన నవీన్‌లతో పాటు తెరాస అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

సీఎం కేసిఆర్‌కు ఆర్యవైశ్యులు ఎంతో రుణపడి ఉన్నారని, గత ప్రభుత్వాలు ఏవి కూడా ఆర్యవైశ్యులకు ప్రాముఖ్యతను ఇవ్వలేదని హస్తకళల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసిఆర్ ఆర్య వైశ్యులకు ఎమ్మెల్సీ, మేయర్ పదవి, నాలుగు కార్పొ రేషన్ల చైర్మన్‌ల పదవులను కేటాయించి సముచిత స్థానం కల్పించాలని ఆయనకు ఆర్యవైశ్యులు ఎంతో రుణపడి ఉన్నారని ఈసమ్మేళనం ద్వారా సీఎం కేసి ఆర్‌కు ప్రత్యకే కృతజ్ఞతలు తెలుపుతూ, సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌లు త్వరగా కోలుకోవాలని ప్రార్థిం చారు. ఈ సమ్మేళనంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్, జిల్లా ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు రమేష్, తోటహరీష్, సంతోష్, మాజీ కార్పోరేటర్ గుండు అశ్రీతావిజయ్‌రాజ్, తొన్నుపూరీ వీరన్న, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండిత్ రాజన్ మిశ్ర కన్నుమూత పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

హైదరాబాద్ ఏప్రిల్ 26:పండిత్ రాజన్ మిశ్ర కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దు:ఖాన్ని వ్యక్తం చేశారు.

"శాస్త్రీయ గాన లోకం లో పండిత్ రాజన్ మిశ్ర ఒక చెరిగిపోనటువంటి ముద్ర ను వదలి వెళ్లారు. బనారస్ ఘరానా తో ముడిపడ్డ మిశ్ర గారి నిష్క్రమణ కళా జగతి కే కాక సంగీత ప్రపంచానికి కూడా తీరని లోటు" అని ఒక ట్వీట్ లో శ్రీ నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ శోక భరిత ఘడియ లో పండిత్ రాజన్ మిశ్ర కుటుంబానికి, అభిమానుల కు ప్రధాన మంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

కరోనా కట్టడి కోసం అప్రమత్తత..

మేడ్చల్, ఏప్రిల్ 26:: దేశ వ్యాప్తంగా విజృంభిస్తున్న కరోనా వైరస్ వ్యాధి నిర్మూలన కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ బిజేపి కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణంలోని 4వ మున్సిపల్ వార్డులో స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ సిబ్బందిచే కరోనా వ్యాధి నియంత్రణ కోసం సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించినట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను ఇంటి నుండి బయటకు రావద్దని ఒక వేళ అత్యవసరం ఉన్న వారు తప్పకుండా మాస్కు ధరించి బౌతిక దూరాన్ని పాటించాలని కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి వార్డు ప్రజలను కోరారు. వచ్చే నెల నుంచి జూన్ నెలలో దేశ వ్యాప్తంగా గరి ఖ్ యోజన పథకం ద్వారా ఒక్కోక్కరికి 5 కిలోల ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం ఉ చితంగా పంపిణి చేయడానికి సిద్ధంగా ఉందని కౌన్సిలర్ వెల్లడించారు. కరోనా వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా దేశ వ్యాప్తంగా 18 సంవత్సరాలు పైబడిన ప్రజలకు ఉచితంగా కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని ఆమె తెలియజేశారు. కరోనా వ్యాధి నిర్మూలన కోసం ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని లేకుంటే ప్రాణాలకే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞాప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడేందుకు యుపి, ఎంపి, మహారాష్ట్ర, ఢిల్లీలలో కోవిడ్ సంరక్షణ కోచీలను మోహరించిన రైల్వేలు

హైదరాబాద్ ఏప్రిల్ 26:కోవిడ్ మహమ్మారి రెండవ వేవ్ విపత్తుకు వ్యతిరేకంగా దేశం పోరాడుతున్న క్రమంలో రైల్వే మంత్రిత్వ శాఖ కోవిడ్ కేర్ ఐసొలేషన్ కోచ్‌ల చొరవను తిరిగి పునఃసమీకరించడంలో ఎటువంటి షరతులు లేని విధానాన్ని అనుసరిస్తోంది. ఈ చొరవను కోవిడ్ 19 తొలి దశ సమయంలో కొన్ని సౌకర్యాలను జోడించి అమలు చేసింది. తక్కువ లక్షణాలు కలిగిన కోవిడ్ రోగుల ఐసొలేషన్ కోసం అదనపు ఆరోగ్య సంరక్షణ సౌకర్యంగా సేవ చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామనే సంకేతం ఇవ్వడానికి కోవిడ్ కేర్ కోచీలను ఇప్పటికే సిద్ధం చేసింది. ప్రస్తుత వేడి పరిస్థితులను తట్టుకునేందుకు ఈ కోచీలకు అదనంగా కూలర్లు, జనపనార తెరలు వంటి సౌకర్యాలను జత చేయడం జరిగింది.

ఈ విషయంలో ఏర్పాటు చేసిన ప్రామాణిక నిర్వహణ పద్ధతి (ఎస్ఒపి) ఉ విధానాలపై, అందుబాటులో ఉన్న కోవిడ్ కేర్ కోచ్‌ల సౌలభ్యంపై రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్లలో మొత్తం 64000 పడకలతో దాదాపు 4000 కోవిడ్ కేర్ కోచీలను ఏర్పాటు చేశారు. ఇందులో కొన్ని కోవిడ్ మొదటి వేవ్ లో రోగుల ఐసొలేషన్ అవసరాలను తీర్చాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించిన జోన్లలో ఐసొలేషన్ కోచీల వివరాలను దిగువన ఇవ్వడం జరిగింది.

ఢిల్లీలో 50 కోచీలు (800 పడకలు)ను షకుర్ బస్తీ స్టేషన్‌లో మోహరించారు (ప్రస్తుతం 4 రోగులను ఇందులో చేర్చారు), దాదాపు 25 కోచీలు (400 పడకలు)ను ఆనంద్ విహార్ టర్మినల్‌లో నిలిపారు. ప్రస్తుతం నందుర్బార్ (మహారాష్ట్ర)లో 21 కోచీలు (378 పడకలు)ను ఉంచగా, ప్రస్తుతం 55 రోగులను ఇందులో చేర్చారు. భోపాల్ స్టేషన్‌లో 20 కోచీలు నిలిపి ఉంచారు. పంజాబ్‌లో మోహరించేందుకు 50 కోచీలను సిద్ధం చేయగా, 20 కోచీలను జబల్పూర్‌లో నిలిపి ఉంచారు.

రాష్ట్ర ప్రభుత్వాల డిమాండ్ మేరకు, ఈ ఐసొలేషన్ కేంద్రాలు తక్కువ నుంచి ఒక మాదిరి లక్షణాలు (రాష్ట్ర ఆరోగ్య అధికారులు ఈ సౌకర్యాలకు నిర్దేశించినట్టు) కలిగిన రోగుల అవసరాలను తీరుస్తాయి. ఈ రోగులకు కేటరింగ్ ఏర్పాట్లను చేయడం, కోచీలలో పారిశుభ్రతను పాటించడం కోసం రైల్వేలు కృషి చేస్తున్నాయి. ఈ ఐసొలేషన్ కోచీలను రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగించడంపై వివరాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతారు.

దేశంలో మెడికల్ ఆక్సిజన్ సరఫరాను భర్తీ చేయడానికి స్టీల్ సెక్టార్ కంపెనీలు తమ వంతు కృషి చేస్తున్నాయి;

హైదరాబాద్ ఏప్రిల్ 26:కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రదాన్ మార్గదర్శకత్వంలో ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు, మరియు ఉక్కు రంగంలోని ఇతర ప్రైవేటు సంస్థలు ప్రస్తుతం దేశం కోసం శ్రమిస్తున్నాయి. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వంతో కలిసి తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయి.

స్టీల్ ప్లాంట్ల మొత్తం రోజువారీ మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం 2834 మెట్రిక్ టన్నులు. స్టీల్ సెక్టార్లో 33 ఆక్సిజన్ ప్లాంట్లు ఉన్నాయి (సిపిఎస్ఇలతో మరియు ప్రైవేట్ లిమిటెడ్ లో) వీటిలో 29 క్రమం తప్పకుండా ట్యాప్ చేయబడతున్నాయి. స్టీల్ సెక్టార్లో రోజువారీ ఎల్ఎమ్ఓ ఉత్పత్తి సామర్థ్యం 2834 మెట్రిక్ టన్నులు కాగా అవి 24 ఏప్రిల్ 2021న 3474 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నాయి.ఇది ఎల్ఎంవో ఉత్పత్తి సామర్థ్యం కంటే ఎక్కువ. ఎందుకంటే చాలా యూనిట్లు నత్రజని మరియు ఆర్గాన్ ఉత్పత్తిని తగ్గించాయి మరియు ఎల్ఎంవోను మాత్రమే ఉత్పత్తి చేశాయి. ఈ ప్రయత్నాలన్నిటితో, ఏప్రిల్ 24 న 2894 టన్నులను వివిధ రాష్ట్రాలకు పంపించారు. పబ్లిక్ ఉ ప్రైవేట్ సెక్టార్స్ లో స్టీల్ ప్లాంట్స్ ఒక వారం ముందు రోజుకు 1500/ 1700 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశాయి.

స్టీల్ ప్లాంట్‌కు ఆక్సిజన్ వాయువు అవసరం. ప్రధానంగా ఉక్కు తయారీకి మరియు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో ఆక్సిజన్ సుసంపన్నం కోసం, లాన్సింగ్ మరియు గ్యాస్ కటింగ్ వంటి అవసరాలకు దీన్ని ఉపయోగిస్తారు. అందువల్ల ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్లలోని క్యాప్టివ్ ఆక్సిజన్ ప్లాంట్లు ప్రధానంగా ఆక్సిజన్, నత్రజని మరియు ఆర్గాన్ వాయువు ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి రూపొందించబడ్డాయి. తరువాత కావలసిన ఒత్తిడిలో ప్రక్రియ అవసరాలను తీర్చడానికి ప్రెజర్ రిడక్షన్ ఉ మేనేజ్మెంట్ సిస్టమ్ (పిఆర్ఎంఎస్) ద్వారా మళ్ళించబడతాయి. ఇటువంటి ప్లాంట్లు గరిష్ట సామర్థ్యంతో 5-6% గరిష్ట లిక్విడ్ ఆక్సిజన్ (ఎల్ఎఎక్స్) ను ఉత్పత్తి చేయగలవు. ఇది పారిశ్రామిక ఆక్సిజన్‌తో పోలిస్తే అత్యంత స్వచ్ఛమైన ఉత్పత్తి. ప్లాంట్లు ఆక్సిజన్‌ను ఉపయోగించడం ద్వారా మాత్రమే ఎల్వోఎక్స్ ఉత్పత్తిని ఆప్టిమైజ్ చేయగలవు మరియు ప్రాసెస్ పారామితులను ఆప్టిమైజ్ చేయగలవు.

ఈ సమయంలో లిక్విడ్ ఆక్సిజన్ ఉత్పత్తిని పెంచడానికి మరియు ప్రైవేటు మరియు పబ్లిక్ రంగంలోని అన్ని ఆక్సిజన్ ప్లాంట్లు రోజంతా పనిచేస్తున్నాయి. అలాగే ఆ ఆక్సిజన్ ను పంపిణీ చేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్టీల్ ప్లాంట్లు ఆక్సిజన్ సిలిండర్లను నింపి రాష్ట్రాలు / ఆసుపత్రులకు కూడా సరఫరా చేస్తున్నాయి.ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలోని స్టీల్ ప్లాంట్లు వివిధ రాష్ట్రాలకు ద్రవ ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. సెయిల్ ద్వారా లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ సగటు డెలివరీ రోజుకు 800 టన్నులకు పైగా పెంచబడింది. ఏప్రిల్ 23 న సుమారు 1150 టి ఎల్ఎంఓ పంపిణీ చేయబడింది. నిన్న పంపిణీ చేసిన పరిమాణం 960 టన్నులు. సెయిల్ నిరంతరం ఎల్ఎంఓ సరఫరాను పెంచుతోంది. 2020 ఆగస్టు నుండి నిన్నటి వరకు బిలాయ్, బోకారో, రూర్కెలా, దుర్గాపూర్ మరియు బర్నపూర్‌లోని సెయిల్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ల నుండి సరఫరా చేసిన మొత్తం లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ 39,647 టన్నులు.

ఆర్ఐఎన్ఎల్ విషయానికొస్తే గత ఆర్థిక సంవత్సరం 2020-21లో ఇది 8842 టన్నుల ఎల్ఎంవోను సరఫరా చేసింది. ఈ ఆర్థికసంవత్సం ఏప్రిల్ 13 నుండి ఈ రోజు ఉదయం వరకు 1300 టన్నులకు పైగా మెడికల్ ఆక్సిజన్ అందించింది. గత మూడు రోజుల్లో 100 టన్నుల నుండి 140 టన్నులకు పెరిగింది. కోవిడ్ రోగుల వైద్య అవసరాలను తీర్చడానికి ఫస్ట్ ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 22 న ఆర్ఐఎన్ఎల్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుండి 100 టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను మహారాష్ట్రకు తీసుకువెళ్ళింది.

వరంగల్ కు విమానాశ్రయం - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ..

వరంగల్, ఏప్రిల్ 26: వరంగల్ అభివృద్ధి చెందాలంటే విమానాశ్రయం ఉండాల్సిదేనని, దానిని సాధించేందుకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు? కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఆయన 43,44 డివిజన్ బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం అధిక నిధులిచ్చిందని గుర్తు చేశారు. వరంగల్ అభివృద్ధికి సైతం బీజేపీ కట్టుబడి ఉందన్నారు. వరంగల్ అన్ని విధాలుగా అభివృద్ధి కావాలంటే.. బీజేపీ మేయర్ గెలవాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేతకానితనం వల్లే వరంగల్‌కు వచ్చిన పీవోహెచ్ పరిశ్రమ నిర్మాణం జరగలేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. వరంగల్‌కు కేసీఆర్ ఏం చేశారో చెప్పాలని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కాగా,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, దుబ్బాక శాసనసభ్యుడు రఘునందన్ రావు 10,11 డివిజన్ లలో బిజెపి అభ్యర్థుల తరుపున నేడు ప్రచారం నిర్వహించారు..

బిజెపి, టిఆర్ ఎస్ లు వరంగల్ కోసం ఏం చేశాయి- నిలదీసిన రేవంత్ రెడ్డి

వరంగల్, ఏప్రిల్ 26:బిజెపి, టిఆర్ ఎస్ లు ఒక నాణానికి బొమ్మ బొరుసు లాంటివారని విమర్శించారు తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిండెంట్ , ఎంపి రేవంత్ రెడ్డి..అభివృద్ధి చేస్తామని బిజెపి అంటుందని, అసలు అభివృద్ధి అంతా మేమే చేశామని టిఆర్ ఎస్ చెప్పుకుంటుందని, అయితే వరంగల్ లో అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు.. వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ప్రచారానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒకరిది మాటలు చెప్పే పార్టీ అయితే మరోకరికి కోతల పార్టీ అంటూ విరుచుకుపడ్డారు.. కాజీపేటకు రైలు కోచ్ ఫ్యాక్టరీని పునర్వీభజన చట్టం ద్వారా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.. కేంద్రంలో ఉన్న బిజెపి గానీ, రాష్ట్రంలో ఉన్నటిఆర్ ఎస్ గానీ కోచ్ ఫ్యాక్టరీని ఇంత వరకు ఎందుకు తీసుకురాలేకపోయారని నిలదీశారు.. టెక్స్ టైల్ పార్క్ ,ఐటీ పార్క్, డంపింగ్ యార్డ్ నిర్లక్ష్యం కీ టీఆర్ఎస్ కారణం కాదా? అంటూ ప్రశ్నించారు.. ఎన్నికలలో గెలవాలనే చూస్తున్నారు కానీ?అభివృద్ధి ఏమీ చేసారని అన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా వరంగల్ నగరానికి ప్రసంగాలు తప్పా ఏం ఇచ్చారని మండిపడ్డారు.. కరోనాతో చాలా మంది మృతి చెందుతున్నారని..కరోనా కట్టడిలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.. ప్రధానీ మోడీ కరోనా విషయంలో నిర్లక్ష్యం చేయడం వలన చాలా మంది చనిపోయారని అన్నారు.. కరోనా సెకండ్ వేవ్ ఉధృతంగా ఉంటుందని హెచ్చరికలు వచ్చినా టీఆర్ఎస్,బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోదని మండిపడ్డారు.. చనిపోతే స్మశానవాటిక కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందంటూ ఫైర్ అయ్యారు.. కరోనా వైద్యంలో నిర్లక్ష్యం చేసిన నాయకులకు ఓటే వేయద్దని పిలుపు ఇచ్చారు?

వచ్చే ఎన్నికల్లో టిఆర్ ఎస్ కే మద్దతు..

కరీంనగర్. ఏప్రిల్ 26:(నేటినిజం ప్రతినిధి):రానున్న మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ పార్టీ టిఆర్ ఎస్ కే మద్దతునిస్తుందని మహా జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి తిరుమలేశ్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో జరగబోయే కార్మిక సంఘాల ఎన్నికల్లో సైతం తెరాస అనుబంధ టీబీజీకేఎస్‌కే తమ పార్టీ భేషరతుగా మద్దతు ఇస్తుందని ప్రకటించారు. రాష్ట్రంలో 18 ఏళ్ల నుంచి ఆ పైబడిన వారందరికి ఉచితంగా కరోనా వ్యాక్సీన్ అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిలో కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అక్కపల్లి కుమారస్వామి, బాదావత్ వెంకటేశ్ నాయక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

చాలా మందికి కొవిడ్ స్వల్పంగానే సోకుతోంది, అందువల్ల ఆక్సిజన్ మరియు మందుల నిల్వలపై భయాందోళనలు అక్కర్లేదు - డాక్టర్ గులేరియా

హైదరాబాద్ ఏప్రిల్ 26:ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా, మెదాంత ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ ట్రెహాన్, ఎయిమ్స్ మెడిసిన్ విభాగం హెడ్ డాక్టర్ నవనీత్ విగ్ మరియు ఆరోగ్య సేవల డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ లు కొవిడ్ 19కు సంబంధించిన ఆందోళనలు మరియు సమస్యలపై ఈ రోజు ప్రసంగించారు.

ఆక్సిజన్ మరియు ఔషధాల కొరత గురించి డాక్టర్ రణదీప్ గులేరియా మాట్లాడుతూ, "ఇళ్లలో రెమెడిసివిర్ మరియు ఆక్సిజన్ వంటి ఇంజెక్షన్ల నిల్వ చేయడం భయాందోళనలను సృష్టిస్తోంది. మరియు ఈ పద్ధతి ఔషధాల కొరతకు కారణమవుతోంది. 85-90% మంది కొవిడ్ రోగులు తేలికపాటి జలుబు, జ్వరం, గొంతు నొప్పి మరియు వంటినొప్పితో మాత్రమే బాధపడతారు. ఇటువంటి వారికి ఇంట్లో ఉంచి చికిత్స అందిస్తే సరిపోతుంది. వారికి ఆక్సిజన్ లేదా రెమెడిసివిర్ అవసరం లేదు." తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉన్న 10-15% మంది రోగులకు ఆక్సిజన్, రెమ్‌డెసివిర్ లేదా ప్లాస్మా మొదలైనవి అవసరమవుతాయని, 5% కంటే తక్కువ మంది రోగులకు వెంటిలేటర్లు లేదా ఇంటెన్సివ్ కేర్ అవసరమని ఆయన అన్నారు.

రెమెడిసివిర్ ఆసుపత్రిలో ఉండటాన్ని తగ్గించదు లేదా ప్రాణాలను కాపాడదు అని ఆయన స్పష్టం చేశారు. మధ్యస్థ మరియు తీవ్రమైన కేసులలో మాత్రమే ఇది ఆసుపత్రిలో ఉండే అవసరాన్ని తగ్గించగలదు. స్వల్ప లక్షణాలున్న వారికి దీన్ని ఉపయోగించడం సమస్యలను క్లిష్టతరం చేస్తుంది. రెమ్‌డెసివిర్ దివ్య ఔషధం కాదు. ఇది ఆసుపత్రులలో మితమైన మరియు తీవ్రమైన కేసులకు మాత్రమే ఉపయోగిస్తారు అని తెలిపారు.

అవసరం లేనివారికి ఆక్సిజన్ అందించడంపై డాక్టర్ గులేరియా మాట్లాడుతూ " 94 కన్నా ఎక్కువ ఆక్సిజన్ లెవల్స్ కలిగి ఉన్నవారికి ఆక్సిజన్ అవసరం లేదు, ఎందుకంటే ఈ స్థాయికి మించి ఆక్సిజన్ లెవల్స్ పెరగడం రక్తంలో ఆక్సిజన్‌ను పెంచదు. అందువల్ల ఇది ఆక్సిజన్ సరఫరాలో కొరతను కలిగిస్తుంది మరియు తీవ్రమైన కేసులకు ఆక్సిజన్ లభ్యతను తగ్గిస్తుంది" అని తెలిపారు.

ఆర్టీ-పిసిఆర్ పాజిటివ్ టెస్ట్ తర్వాత వెంటనే తీసుకోవలసిన చర్యలపై డాక్టర్ నరేష్ ట్రెహాన్ మాట్లాడుతూ " ప్రజలు మొదట స్థానిక లేదా కుటుంబ వైద్యులను సంప్రదించాలని అన్నారు. కొవిడ్ వైద్య విధానంపై వైద్యులందరికీ తెలుసు. తద్వారా రోగి లక్షణాలను బట్టి హోం ఐసోలేషన్ కు సిఫార్సు చేయవచ్చు. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడే యోగా మరియు ప్రాణాయామం గురించి డాక్టర్ ట్రెహాన్ సలహా ఇచ్చారు. డబుల్ మాస్కింగ్, భౌతిక దూరం మరియు చేతుల పరిశుభ్రత యొక్క అవసరాలను డాక్టర్ ట్రెహాన్ పునరుద్ఘాటించారు. సరైన రక్షణ కోసం మాస్క్ ను ముక్కు మరియు నోటి చుట్టూ గాలి మార్గాన్ని మూసివేయాలని అన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

ఆక్సిజన్ డిమాండ్‌పై డాక్టర్ ట్రెహాన్ మాట్లాడుతూ ప్రస్తుత సంక్షోభంలో మెడికల్ ఆక్సిజన్ డిమాండ్ అకస్మాత్తుగా పెరిగిందని అయితే దాని సరఫరా, తయారీ కోసం సరిపడా సౌకర్యాలు మన పరిశ్రమకు ఉన్నాయని అన్నారు. అయితే అందుకు అవసరమైన క్రయో రవాణా లేదు. దీనిపై ప్రభుత్వం చురుకుగా పనిచేస్తోంది. రాబోయే ఐదు నుంచి ఏడు రోజుల్లో పరిస్థితి అదుపులో వస్తుందని చెప్పారు.

పరిస్థితిని అదుపు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అనే అంశంపై డాక్టర్ సునీల్ కుమార్ ప్రసంగించారు. గత సంవత్సరం కోవిడ్ వచ్చినప్పుడు ఎటువంటి సంసిద్ధత లేకుండా ప్రభుత్వం అతి త్వరలో సామర్థ్యాన్ని అత్యున్నత స్థాయికి పెంచింది.

కరోనా సంక్షోభానికి ముందు ఒకటి మాత్రమే ఉన్న ప్రయోగశాలలు 2500 కి పైగా ఏర్పాటు చేయబడ్డాయి. అలాగే పరీక్షా సామర్థ్యాన్ని రోజుకు లక్షల సంఖ్యకు పెంచాము. ట్రాకింగ్ మరియు కాంటాక్ట్ ట్రేసింగ్ మరియు పిపిఇ కిట్లు మరియు ఇతరుల తయారీని పెంచామని చెప్పారు. టీకాలు ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తూ టీకాల దుష్ప్రభావాలు అతి తక్కువ స్థాయిలో ఉన్నాయని.. టీకాలు మరియు తగిన ప్రవర్తన కొవిడ్ వ్యాప్తిని అరికడతాయని డాక్టర్ సునీల్ చెప్పారు.

డాక్టర్ నవ్ నీత్ మాట్లాడుతూ రోగులకు చికిత్సను అందించే మన ఆరోగ్య కార్యకర్తలను మనం రక్షించాల్సిన అవసరం ఉంది. మన ఆరోగ్య కార్యకర్తలను కాపాడటానికి కొవిడ్ వ్యాప్తి గొలుసును విచ్ఛిన్నం చేయాలి మరియు అంటువ్యాధుల సంఖ్యను తగ్గించాలి. గొలుసును విచ్ఛిన్నం చేయడం సమాజంలోని అన్ని వర్గాల బాధ్యత. అన్నింటికంటే కొవిడ్ 19 సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ప్రజల బాధ్యత అని చెప్పారు.

కర్ణాటకలో రెండు వారాల లాక్‌డౌన్

బెంగళూరు, ఏప్రిల్ 26:: దేశంలో కరోనా కట్టడి కోసం మరో రాష్ట్రం లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది. కర్ణాటకలో మంగళవారం నుంచి రెండు వారాల పాటు లాక్‌డౌన్ విధించారు. గడిచిన 24 గంటల్లో ఏకంగా 34 వేల కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం రాత్రి 9 గంటల నుంచి 14 రోజుల పాటు రాష్ట్రంలో కొవిడ్ కర్ఫ్యూ విధిస్తున్నామని కర్ణాటక ముఖ్యమంత్రి బీఎస్ యెడ్యూరప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా క్లోజ్ డౌన్ అనే పదం ఆయన వాడారు.

ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు నిత్యావసర వస్తువుల దుకాణాలకు అనుమతి ఇచ్చారు. కర్ఫ్యూ సమయంలో ప్రజా రవాణా ఉండదని కూడా స్పష్టం చేశారు. కేవలం నిర్మాణ, తయారీ, వ్యవసాయ రంగ పనులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. ఎమర్జెన్సీ అయితే తప్ప రాష్ట్రంలో కానీ, ఇతర రాష్ట్రాలకు కానీ ప్రయాణాలను అనుమతించరు.

ప్రజలు దీనికి సహకరించాలని, అలా అయితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలగని యెడ్యూరప్ప అన్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రుల్లో 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న వారికి ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు కూడా చెప్పారు. కర్ణాటకలో గడిచిన 24 గంటల్లో మొత్తం 34,804 కేసులు నమోదు కాగా.. 143 మంది మరణించారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 13.39 లక్షలకు, మరణాల సంఖ్య 14,426కు చేరింది. ఆదివారం ఒక్క రోజే బెంగళూరులోనే 20 వేల కొత్త కేసులు వచ్చాయి

పేరుకుపోతున్న మృతదేహాలు : పార్కులు, పార్కింగ్ సదుపాయాల్లోనూ అంత్యక్రియలు!

న్యూఢిల్లీ,,, ఏప్రిల్ 26: : కొవిడ్-19 సెకండ్ వేవ్ తో దేశ రాజధానిలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. దవాఖానల్లో పడకల కొరతలు, ప్రాణాలను నిలబెట్టే ఆక్సిజన్ కొరత ఢిల్లీని వేధిస్తోంది. ఇక కరోనా మహమ్మారితో ఆదివారం ఒక్కరోజే 350 మంది మరణించగా 22,933 తాజా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కరోనా మరణాలతో ఢిల్లీలోని స్మశానాలు బాధితుల మృతదేహాలతో కిక్కిరిశాయి. మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు తమ ఆప్తుల అంత్యక్రియల కోసం వేచిచూడాల్సి వస్తోంది. రోజూ కరోనా రోగుల మృతదేహాలు తరలివస్తుండటంతో ఢిల్లీలోని స్మశానాల వద్ద విపరీతమైన రద్దీ నెలకొంది. స్మశానాల్లో ఖాళీ లేక పార్కులు, పార్కింగ్ సదుపాయాలు, ఖాళీ స్థలాల్లోనూ కొవిడ్-19 రోగుల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. సరై కలే ఖాన్ స్మశానంలో కొత్తగా 50 ప్లాట్ ఫాంలు నిర్మించగా ఢిల్లీలోని రెండో అతిపెద్ద స్మశానం పంజాబిబాగ్ లోని క్రిమేషన్ ను కేవలం కరోనా వైరస్ రోగులకే కేటాయించారు. ఇక ఘజీపూర్, వజీరాబాద్ లోని స్మశానాల్లోనూ కరోనా రోగుల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు పదుల సంఖ్యలో అదనపు ప్లాట్ ఫాంలను ఏర్పాటు చేశారు.

వీరయ్య మరణవార్త ఎంతో కలచివేసింది: చిరంజీవి

హైదరాబాద్ ఏప్రిల్ 26:ప్రముఖ హాస్యనటుడు పొట్టి వీరయ్య ఆకస్మిక మృతి పట్ల చిరంజీవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరయ్య వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను అధిగమించారన్నారు. ఆయన వివిధ భాషల్లో 300కు పైగా సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వీరయ్య మరణవార్త నన్ను ఎంతో కలిచి వేసింది. వీరయ్య కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చిరంజీవి అన్నారు.

పేద సినీ ఆర్టిస్టులు, కళాకారుల సంక్షేమం కోసం పనిచేయడం పట్ల గతంలో చిరంజీవికి ధన్యవాదాలు తెలియజేశారు వీరయ్య. అనారోగ్యం బారిన సమయంలో వీరయ్యకు చిరంజీవి ఆర్థికంగా బాసటగా నిలిచారు. వీరయ్య గుండెపోటుతో హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన విషయం తెలిసిందే.

కొవిడ్ బారిన పడిన భార్యను చంపి తాను ఆత్మహత్య

పాట్నా, ఏప్రిల్ 26: : భార్యకు కొవిడ్-19 పాజిటివ్‌గా తేలడంతో ఆమెను చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడో భర్త. ఈ విషాద సంఘటన బిహార్ రాజధాని పాట్నాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అతుల్ లాల్. రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతని భార్య పాట్నాలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుంది. అస్వస్థతకు గురైన భార్యకు పరీక్షలు చేయించగా కొవిడ్-19 పాజిటివ్‌గా తేలింది. దీంతో భయాందోళనకు గురైన భర్త ఆమెను హతమార్చాడు. అనంతరం తాను భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తరలించారు.

మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం - మంత్రి ఎర్రబెల్లి..

వరంగల్, ఏప్రిల్ 26: మైనార్టీ కుటుంబాల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం హన్మకొండ స్నేహ నగర్ లోని యస్.వి.కన్వెన్షన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి సారిగా క్రిస్మస్ పండుగని అధికారిక కార్యక్రమంగా గుర్తించి వారికి ఉచిత స్థానం కల్పించే అధికారికంగా నిర్వహించిన ఘనత మన సియం కెసిఆర్ గారికి దక్కుతుందని తెలిపారు. నిరుపేద క్రిస్టియన్లకు క్రిస్మస్ సందర్భంగా బట్టలు పంపిణీ చేస్తూ వారికి నేనున్నానని భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, టిఆర్ఎస్ పార్టీకి, పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలిచి, ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేసి, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించే దిశగా వెళుతోందన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లు తీసేయడం వల్ల జరిగే అనర్థాలకి బిజెపి ప్రభుత్వం తప్పక బాధ్యత తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సియం కేసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖామంత్రి కె టి ఆర్ లు కరోనా నుండి పూర్తి ఆరోగ్యంగా కోలుకోవాలని ఫాదర్ ల తో కలిసి ప్రార్థనలు నిర్వహించారు.

ఆపత్కాలంలో అండగా కెటిఆర్ - ఎపిలోని మహిళా పేషేంట్ కు రెమిడిసివిర్ అందజేత

హైదరాబాద్ ఏప్రిల్ 26:మంత్రి కెటిఆర్ సామాన్యునిలా ఉండే ఆయన ఎవరికి ఏ సాయం కావలసినా ఒక్క ట్విట్ చేస్తే చాలు వెంటనే స్పందించేస్తారు.. దీనికోసం తన ట్విట్టర్ ఖాతాను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక టీమ్ నే ఏర్పాటు చేసుకున్నారు.. కరోనా సమయంలో ఆయన ట్విట్టర్ ఖాతాలో సాయం కోరుతూ చేసిన ప్రతి ట్విట్ కి స్పందించి మానవతా గుణాన్ని చాటుకున్నారు..ప్రస్తుతం ఆయనే కరోనా పాజిటివ్ తో ఐసోలేషన్ లో చికిత్స పొందుతున్నారు.. అయినా తన సేవా గుణం మరిచిపోలేదు.. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ లో ఓ యువతి కొవిడ్ భారిన పడి ఆస్పత్రిలో చేరింది.

తమ సోదరి స్థితిని వివరిస్తూ గుప్తా అనే ట్విట్టర్ తమకు రెమ్‌డెసివిర్ డ్రగ్ కావాల్సిందిగా మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్ ద్వారా విన్నవించాడు. దయచేసి ఆంధ్రా ప్రజలను ఆదుకోవాల్సిందిగా కోరాడు. దీనిపై తక్షణం స్పందించిన మంత్రి కేటీఆర్ తన స్నేహితుడు, ఏపీ పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి మేకపాటి గౌతమ్ మీకు సహాయం చేయనున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ సూచన మేరకు ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్ బాధితులకు అవసరమైన సహాయాన్ని వెంటనే అందించారు. దీనిపై బాధితుడు స్పందిస్తూ ఇరు రాష్ట్రాల మంత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తెలంగాణ, ఆంధ్రా బేదం భావం లేకుండా ఆపదలో ఉన్నా అంటే చాలు నేనున్నా అని ధైర్యం చెప్పి సహాయం చేసేవాడే మా కేటీఆర్ అన్న అని నెటిజన్లు సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే కెటిఆర్ ట్విట్టర్ ఖాతాలో నిత్యం వందకు పైగా సాయం కోసం ట్విట్లు వస్తున్నాయి.. వాటన్నింటిని పరిష్కరిస్తూ కెటిఆర్ మర్యాద రామన్నగా మన్ననలు పొందుతున్నారు..

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-సింగిల్ విండో చైర్మన్ రేగుల పాటికృష్ణదేవరాయలు

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 26: (నేటినిజం ప్రతినిధి): రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ మండలం అర్బన్ రుద్రవరం గ్రామ సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణ దేవరాయలు అన్నారు, వేములవాడ మండలం రుద్రవరం సింగిల్ విండో పరిధిలోని రుద్రవరం సంకె పల్లి, ఆరెపల్లి అయ్యోరుపల్లి గ్రామాల్లో ఎంతగా లో కృషి చేస్తున్నారని , ప్రతి సోమవారం వరి ధాన్యం కొనుగోలు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు

ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కృష్ణ దేవరాయలుమాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పండించిన ప్రతి వరి ధాన్యపు చివరి గింజను కొనుగోలు చేస్తామన్నారు, రైతులు ఆరుగాలం కష్ట పడిపండించిన వరి దాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు దర పొందాలన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ఉరిడి రాంరెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ ఉరిడిప్రవీణ్ ,సింగిల్ విండో డైరెక్టర్ ,ఉప సర్పంచ్ తాడం శ్రీనివాస్,వార్డ్ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు జింక వేణు, మెడికల్ రాజిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు,

కరోనా వైద్యాన్ని ఆరోగ్యశ్రీ లో చేర్చాలి: జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 26: (నేటినిజం ప్రతినిధి):మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కరోనా ను ఆరోగ్యశ్రీ లో చేర్చకపోవడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ అన్నారు.కరొనా వ్యాధికి చికిత్స ను ఆరోగ్యశ్రీ లో చేర్చి పేద ప్రజలకు వైద్యం భారం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.కరోనా వ్యాధి గురించి విస్తృతంగా వ్యాపిస్తున్న నైపధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కోవిడ్ వ్యాధిగ్రస్తులకు బెడ్స్ మందుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. పక్క రాష్ట్రం ఏపీ లో అక్కడి ప్రభుత్వం సంవత్సరం నుండి కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీ తో అందిస్తుంది, మరి ధనిక రాష్ట్ర అని పిలవబడే మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీ లో ఎందుకు చేర్చడం లేదు అని ఆయన అన్నారు. వెంటనే ఆరోగ్యశ్రీలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడంకె ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. కరోనా వచ్చిన వారందరినీ గాంధీ ఆస్పత్రికి వెళ్లాలని చెప్పిన కేసీఆర్ అతనికి కరోనా వచ్చినప్పుడు యశోద ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం ఎంతవరకు సబబు అని ఆయన అన్నారు. బెడ్స్ దొరకక తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలకు ఏలాంటి సౌకర్యం అందించకపోవడం పూర్తిగా తెలంగాణ రాష్ట్రం విఫలమైందని ఆయన అన్నారు మాట మీద నిలబడని ముఖ్యమంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భారత్‌కు సహాయానికి పెంటగాన్‌కు ఆదేశాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 26:: కొవిడ్-19 మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారత్‌లోని ఆరోగ్య సంరక్షణ కార్మికులకు అవసరమైన సహకారం అందించాలని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ పెంటగాన్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌లో కరోనా రెండో దశ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేశారు. వైరస్‌పై పోరాడుతున్న వారికి వైద్య పరికరాలను అందించాలని, తమ వద్ద ఉన్న అన్ని వనరులను వినియోగించాలని సూచించినట్లు ట్వీట్ చేశారు. రాబోయే రోజుల్లో ఆక్సిజన్ సంబంధిత పరికరాలు, టెస్ట్ కిట్లు, వ్యక్తిగత రక్షణ పరికరాలతో సహా అవసరమైన సామగ్రిని అందిస్తామన్నారు. మహమ్మారిని ఎదుర్కొవడానికి భారత్?కు అండగా నిలవడానికి అమెరికాలోని ఇతర విభాగాలు, పరిశ్రమలతో సమన్వయం చేసుకొని పనిచేయనున్నట్లు పేర్కొన్నారు.

భారత్‌లో సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అవసరమైన సహాయం అందించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అమెరికన్ వనరులను సమీకరించాలని ఆదేశించిన తర్వాత లాయిడ్ ఆస్టిన్ నుంచి ప్రకటన వచ్చింది. గతేడాది కరోనా ఫస్ట్ వేవ్‌లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అభ్యర్థన మేరకు భారత్ 50 మిలియన్ల హైడ్రాక్సీ క్లోరోక్విన్ మాత్రలను ఆ దేశానికి పంపిన విషయం తెలిసిందే. అమెరికా నుంచి సాయంలో భాగంగా.. 300కుపైగా ఆక్సిజన్ మిషన్లు న్యూయార్క్? నుంచి ఆదివారం ఉదయం భారత్?కు బయలుదేరినట్లు అధికారులు వెల్లడించారు. ఐదు టన్నుల ఈ ఆక్సిజన్?ను ఎయిర్ ?ఇండియా రవాణా చేస్తోంది. సోమవారం మధ్యాహ్నం వరకు ఢిల్లీకి చేరుకోనున్నాయి.

కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం.....

-హర్షం వ్యక్తం చేసిన టీ యూ డబ్ల్యూ జె...

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 26: (నేటినిజం ప్రతినిధి):జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం ప్రకటన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల 200 మంది కరోనా సోకిన జర్నలిస్టులకు తక్షణ సాయం అందించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజె(హెచ్ వన్) 143)), ఇతర జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడనీ శుభసూచకమన్నారు. రాష్ట్రంలో కరోనా సెకండ్ వేవ్ ఉధృతంగా ఉన్న తరుణంలో కేవలం గత 10 రోజుల సమయంలోనే 15 మంది జర్నలిస్టులు కరోనా బారిన పడి మరణించిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి ఈ కీలక నిర్ణయం తీసుకున్నదని వివరించారు. కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణమే రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం తరపున మీడియా అకాడమి ప్రకటించిందని పేర్కొన్నారు. ఇటీవల కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలు రెండు లక్షల ఆర్థిక సహాయం కోసం తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి కార్యాలయానికి మే, 10వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలి. మరణిం చిన జర్నలిస్టుల కుటుంబాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో కరోనా మరణ ధృవీకరణ పత్రము, అక్రిడిటేషన్ కార్డు, కరోనా పాజిటివ్ రిపోర్టులతోపాటు ఆయా జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు ధృవీకరించవలసి ఉంటుంది. ఆయా జర్నలిస్టు సంఘాలు మరణించిన కుటుంబాల తరుఫున ధృవీకరణ పత్రాలు సమర్పించడానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాము. దరఖాస్తుల పంపవలసిన చిరునామా: కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి, హైదరాబాద్ చిరునామా: ఇంటి నెం.10-2-1, సమాచార భవన్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ కాంప్లెక్స్, హైదరాబాద్. ఇతర వివరాలకు టెలిఫోన్ నెం.040-23298672/74 నెంబర్లను సంప్రదించగలరు. జర్నలి స్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఫ్రంట్ లైన్ వారియర్లుగా జర్నలిస్టులను గుర్తించి ప్రత్యేకంగా కరోనా పరీక్షా కేంద్రాలు, జర్నలిస్టులందరికీ టీకా కార్యక్రమం, కరోనా బారిన పడుతున్న జర్నలిస్టులకు ఆసుపత్రులలో ప్రత్యేకం గా వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. అట్లాగే కొత్తగా 200 మంది జర్న లిస్టులు కరోనా బారిన పడిన వారికి కూడా నేటి నుంచి మీడియా అకాడమి ద్వారా తక్షణ ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తామని లాయక్ పాషా భరోసా కల్పించారు.

సీసీ రోడ్లు ప్రారంభించిన సర్పంచ్

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 26: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామం లో గ్రామ పంచాయతీ నిధులతో పోచమ్మ గుడి ముందు నుండి బీరప్ప గుడి వరకు సీసీ రోడ్ ను స్థానిక సర్పంచ్

ఉ రిడి రాంరెడ్డి,స్థానిక ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఊరి డిప్రవీణ్ తో కలిసి ప్రారంభించారు అలాగేఎల్లమ్మ గుడి ముందు నుండి మాడెళ్లయ్య గుడి వరకు సీసీ రోడ్ కొరకు భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో సర్పంచ్,సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరాయలు, ఉప సర్పంచ్ తాడం శ్రీనివాస్ , వార్డ్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్ లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య , టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మెడికల్ రాజిరెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు, యాదవ సంఘం అధ్యక్షులు,సభ్యులు,రజక సంఘం అధ్యక్షులు, సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు ఇట్టి కార్యక్రమం పాల్గొన్నారు.

ఘట్‌కేసర్, కీసర మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 26: : జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గం ఘట్‌కేసర్, కీసర మండలాల్లోని ఏదులాబాద్, మాదారం, ప్రతాప సింగారం, కీసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, ఇందిరా, సహకార సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి, సర్పంచులు, పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం..

హైదరాబాద్ ఏప్రిల్ 26: రెజిమెంటల్ బజార్‌లోని సలూజ నర్సింగ్ హోంలో కోవిడ్ వాక్సినేషన్ కేంద్రం ఏర్పాటుకు యాజమాన్యం అంగీకారం తెలిపిందని మాజీ కోఆప్షన్ సభ్యుడు నర్సింహా ముదిరాజ్ తెలిపారు. ఈ మేరకు ఆస్పత్రి ఎండీ డాక్టర్ రాజేంద్ర సలూజతో కలసి జిల్లా వైద్యాధికారి వెంకట్ ని ఆయన కార్యాలయంలో కలసి సలూజ ఆస్పత్రిలో కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నర్సింహ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయన్న చోరవతో సలూజ నర్సింగ్ హోం యాజమాన్యం కేంద్రం ఏర్పాటుకు ఓ ప్రత్యేక గదిని కేటాయించేందుకు అంగీకారం తెలిపిందన్నారు. ఇదే విషయాన్ని జిల్లా వైద్యాధికరి దృష్టికి తీసుకు వెల్లామని ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు. రెజిమెంటల్ బజార్ ప్రజల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com